నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 10 పేజీలు




# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్



- పోలింగ్ సరళిని పర్యవేక్షించిన అధికారులు
- పకడ్బందీగా పోలీస్ బందోబస్తు
- అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్స్‌లో పదిలం
- మూడో తేదీన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు..
- పకడ్బందీగా అధికారులు ఏర్పాట్లు..

(వివరాలు లోపలి పేజీల్లో)

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలో మెదక్ -నిజామాబాద్ -కరీంనగర్ -ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. దీంతో ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారు. అన్ని జిల్లాల్లో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేశారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్ల లో ఎన్నికలు జరిగాయి.








సల్లంగా చూడు సామి...

## వచ్చే యేడాది మల్లొస్తాం..



- తిరుగు ప్రయాణంలో రాజన్నకు భక్తుల వేడుకోలు
- రాజన్న సన్నిధిలో ఘనంగా ముగిసిన మహాశివరాత్రి వేడుకలు

2లో సూర్య వేములవాడ



పెరిగిన పోలింగ్‌తో ....

## ఎవరికి మేలు..!?

- తమకే లాభం అంటున్న అభ్యర్థులు, అనుచరులు....

సూర్య, హుజూరాబాద్



కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా హుజురాబాద్ మండలంలో ఓటింగ్ శాతం భారీగా పెరగడంతో... పెరిగిన పోలింగ్ ఎవరికి లాభం అనే చర్చ (మిగతా 2లో)



పదవీ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి.శ్రీ కీర్తి అంజయ్య-సరోజ గార్లు
ASI
Karimnagar Rural Police Station
గత 41 సం॥లుగా పోలీస్ శాఖలో అంకిత భావంతో పనిచేసి, అధికారుల మన్ననలను పొంది, వృత్తినే దైవంగా భావించిన మా నాన్న శ్రీ కీర్తి అంజయ్య, ASI గారు నేడు పదవీ విరమణ చేస్తున్న శుభసందర్భంగా వారికివే మా హార్ధిక శుభాకాంక్షలు..

కుమారులు-కోడళ్ళు: కీర్తి సంతోష్‌కుమార్-శ్రీలత
కీర్తి కిషోర్‌కుమార్-సౌందర్య
కుమార్తె-అల్లుడు: కుంచకూరు స్వప్న-రఘు
మనుమరాళ్ళు: నిక్షిప్త, ప్రియదర్శిని, పవనప్రియ
మనుమలు: కార్తికేయ, హేమంత్ చంద్ర

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు ,18 టీచర్స్ పోలింగ్ స్టేషన్లలో గ్రాడ్యుయేట్లు ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఎమ్మెల్సీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అటు అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళికను రచించారు జిల్లా కలెక్టర్. ఆ మేరకు ప్రశాంతంగా ఎన్నికలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు. కరీంనగర్ లోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచనున్నారు. ఈ మేరకు వాటిని స్వీకరించినందుకు అధికారులు రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మెదక్ నిజాంబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చే ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ బాక్స్ లను ఎక్కడికి అక్కడ అధికారులు స్వీకరించి భద్రపరచనున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాటు చేశారు. అంబేద్కర్ స్టేడియంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్ట్రాంగ్ రూముల 24 గంటల పాటు నిఘా నీడన పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం అర్ధరాత్రి వరకు అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు చేరుకొనున్నాయి. 15 జిల్లాల పోలింగ్ స్టేషన్లో నుంచి ఎన్నికల విధులను నిర్వహించిన అధికారులు, సిబ్బంది బ్యాలెట్ బాక్సులు ఎన్ని కల సామా గ్రిని కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి తీసుకురాను న్నారు. ఈ మేరకు పటిష్టమైన భద్రత మధ్య బ్యాలెట్ బాక్స్ లను తరలించనున్నారు.





**కరీంనగర్ జిల్లాలో..**

కరీంనగర్ జిల్లాలో 71 వేల 545 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, 4 వేల 305 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు.మొత్తం 103 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరిగింది. ఇందులో 85 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు కాగా, 18 ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. రెవెన్యూ డివిజన్లో వారీగా పరిశీలిస్తే కరీంనగర్ రెవెన్యూ డివిజన్లో 69 గ్రాడ్యుయేట్, 12 టీచర్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్లో 16 గ్రాడ్యుయేట్ 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ల లో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. కరీంనగర్ జిల్లాలో మొత్తం 103 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 312 మంది పోలింగ్ ఆఫీసర్లు, 36 మంది రిజర్వు సిబ్బంది, మొత్తం 451 మంది పోలింగ్ విధుల్లో పాల్గొన్నారు. . జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లు, 12 మంది సెక్టార్ ఆఫీసర్లు విధులు నిర్వర్తించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4వరకు పోలింగ్ జరిగింది. పలు ప్రాంతాల్లో నాలుగు గంటల లోపల పోలింగ్ కేంద్రానికి చేరుకున్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు అధికారులు. ఆయా చోట్ల ఆరు ఏడు గంటల వరకు కూడా పోలింగ్ జరిగింది. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో గల రిసెప్షన్ సెంటర్‌కు తరలించనున్నారు.

**మూడో తేదీన ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు..**
**పకడ్బందీగా అధికారులు ఏర్పాట్లు..**

ఈనెల మూడో తేదీన సోమవారం రోజున ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. కరీంనగర్‌లోని బిఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నారు. కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడానికి ఇప్పటికే అధికారులకు సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు కౌంటింగ్ నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పటిష్టమైన బందోబస్తు మధ్య ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు జరగనుంది.

# పెరిగిన పోలింగ్‌తో .... ఎవరికి మేలు..!?

*(మొదటి పేజి తరువాయి)*

మండలంలో జోరుగా సాగుతుంది. గత పట్టభద్రుల ఎన్నికలను మామూలుగా తీసుకున్న అన్ని రాజకీయ పార్టీలు ఈసారి జరిగిన పట్టభద్రుల ఎన్నికలు మాత్రం చావో...రేవో అన్నట్లుగా భావించి ప్రచారాలు నిర్వహించాయి. ఓటర్ల మధ్య బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, బిఎస్పి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, ఇండిపెండెంట్ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు, సర్దార్ రవీందర్ సింగ్ ల పేర్లు వినిపించాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేరు మొదట్లో బాగా వినిపించిన తర్వాత ఆయనకు వ్యతిరేక పవనాలు వీచాయి. బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి పై కొంత యువకుల్లో క్రేజ్ కనబడ్డప్పటికీ పూర్తిగా వారు అనుకున్న స్థాయిలో పేరు రాలేదని కార్యకర్తలు గుసగుస లాడుతున్నారు. బిఎస్పీ పార్టీ నుండి పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ కు యూత్ ఫాలోయింగ్ కొట్టొచ్చేటట్టు కనపడింది. కాంగ్రెస్ పార్టీ ఒక వర్గం సైతం హరికృష్ణ కి మద్దతు ఇచ్చినట్లు తెలుస్తుంది. ఇండిపెండెంట్ లలో యాదగిరి శేఖర్ రావుకు ప్రత్యేకమైన ఓటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. ఆయనకు ప్రైవేట్ ఉపాధ్యాయులు గంపగుత్తగా ఓట్లు వేయగా ఇతర పార్టీల వారు సైతం ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు వేసినట్లు తెలుస్తుంది. కాగా పోలింగ్ సరైనది చూస్తే హరికృష్ణ కే ఎక్కువ పోలైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పోలింగ్ బాక్స్ లో పడ్డ ఓట్లు ఎవరికి మొగ్గు చూపుతాయో తెలియాలంటే మార్చి మూడో తేదీ వరకు ఆగాల్సిందే.

**పెరిగిన ఓటింగ్ ఎవరికి లాభం...?**

మందకోడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం నుండి ఒక్కసారిగా భారీ సంఖ్యలో పెరగడంతో పోలింగ్ పర్సంటేజీ 69.07 శాతం నమోదయింది. హుజురా బాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అనుచరులు పట్టభద్రులకు డబ్బులు ఇచ్చారనే ప్రచారం జరిగింది. టీచర్ అభ్యర్థి మల్క కొమురయ్య టీచర్లకు ఐదు వేల రూపాయలు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో పట్టభద్రులు సైతం తమకు డబ్బులు రాజకీయ పార్టీల నాయకులు అందిస్తారని ఆశగా ఎదురు చూశారు. కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రులకు ఎక్కువ డబ్బులు ఇచ్చారని ప్రచారం జరగడంతో తమకు కూడా ఇస్తారని చాలా మంది పట్టభద్రులు పోలింగ్ కేంద్రానికి రాకుండా ఇంటి వద్దనే ఎదురుచూసినట్లు తెలుస్తుంది. పట్టభద్రులకు కూడా ఇచ్చిన నాయకులు కొంతమందికి మాత్రమే మిగతా వారికి ఇవ్వలేదని తెలియడంతో పలువురు పట్టభద్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మహాశివరాత్రి కావడం చాలా మంది జాగారం చేయడం వల్ల తెల్లవారి పోలింగ్ రావడానికి కొంత ఆలస్యం చేశారని, అందుకే మధ్యాహ్నం పోలింగ్ పర్సంటేజ్ పెరిగిందని భావిస్తుండగా... డబ్బుల కోసం ఎదురు చూసి ఇవ్వకపోవడం వల్ల ఆగ్రహంతో తప్పని పరిస్థితుల్లో పట్టభద్రులు పోలింగ్ సాయంత్రం వేళ వచ్చారని మరో వాదన వినిపిస్తుంది. పోలింగ్ శాతం పెరగడం కాంగ్రెస్ పార్టీకి నష్టం అవుతుందని కొంత మంది వాదిస్తుండగా, డబ్బులు ఇవ్వడం వల్లనే వచ్చి ఓట్లు వేశారని, పెరిగిన పోలింగ్ అంతా కాంగ్రెస్ కే లాభమని మరి కొంత మంది వాదిస్తున్నారు. బిజెపి మద్దతుదారులు మాత్రం తమకు వచ్చే ఓట్లు ఖచ్చితంగా పడ్డాయని అంటున్నారు. ఇండిపెండెంట్ లలో యాదగిరి శేఖర్ రావుకు వివిధ ప్రాంతాల్లో సైలెంట్ గా ఓట్లు పడ్డాయని ఆయన అభిమానులు చెప్తున్నారు. ఎవరి లెక్కలు ఎలా ఉన్నా గెలుపు ఎవరిది అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## అక్రమ ఇసుక డంపు స్వాధీనం కేసు నమోదు.

**సూర్య ఓదెల**

ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక నిలువ చేసి తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులు పై పొత్కపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం రోజు రాత్రి గుంపుల భారత్ పెట్రోలియం బంకు ప్రక్కన గల రైస్ మిల్ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక డంపు నిల్వ చేసి హైదరాబాద్ కు కంటైనర్ ద్వారా పంపిస్తున్న తరుణంలో పోలీసులు దాడి చేసి ఇసుక లారీ తో పాటు లోడర్ ను సీజ్ చేశారు. నిలువ చేసిన 20 ట్రాక్టర్ల ఇసుక డంపు ను గూర్చి ఓదెల తాసిల్దార్ కు సమాచారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు. ఇసుకను తరలిస్తున్న వ్యక్తులు పెద్దిరెడ్డి జనార్దన్ రెడ్డి, మణి దీప్, పొన్నగంటి సురేష్, కోరి భాస్కర్, రాజన్ కుమార్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై ది కొండ రమేష్ తెలిపారు.





## సల్లంగా చూడు సామి... వచ్చే యేడాది మల్లొస్తాం..

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి క్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు బుధవారం ముగిశాయి. ఈనెల 25 నుండి 27 వరకు మూడు రోజులుగా రాజన్న ఆలయంలో అత్యంత వైభవంగా మహాశివరాత్రి వేడుకలు జరిగాయి. దాదాపు మూడు లక్షల వరకు భక్తులు వస్తారనే అంచనాతో అధికారులు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల నుంచి ముల్లేమూట, పిల్లపాపలతో కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి జనం తరలి వచ్చారు. మూడు రోజుల వేడుకలకు సుమారు 3 లక్షలకు పైగా భక్తులు హాజరైనట్లు అధికారులు అంచనా వేశారు. పెద్దఎత్తున ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, ఇతరత్రా వాహనాల్లో తరలివచ్చి భక్తులు రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో విడిది చేశారు. భక్తుల ఏర్పాట్ల కొరకు ఆలయ అధికారులు 1.70 కోట్లు ఖర్చు చేశారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ఆలయ ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని తరించారు. రాజన్నకు ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకున్నారు. పెద్ద ఎత్తున భక్తులు తులాభారం వేసి బెల్లం(బంగారం)ను పంచి పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం తిరుగు ప్రయాణం అవుతున్న సందర్భంలో భారీగా భక్తులు రాజన్నను దర్శించుకోవడంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. బద్ది పోచమ్మకు బోనాలు సమర్పించడానికి భక్తులు బారులు తీరారు. రాజన్న ఆలయ వద్ద, గుడి ముందు ప్రధాన ద్వారం వద్ద భక్తులు కుటుంబ సమేతంగా రాజన్నకు దండం పెట్టుకొని 'వెళ్లొస్తాం రాజన్నా..' అంటూ తిరుగు ప్రయాణమయ్యారు. కట్టకింద తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్, తిప్పాపూర్ ప్రధాన బస్టాండ్లు భక్తుల తిరుగు ప్రయాణంతో కిటకిటలాడాయి. దూర ప్రాంతాలకు వెళ్లే భక్తులు వంటావార్పు చేసుకొని భోజనం అనంతరం వారి వాహనాల్లో తిరుగు ప్రయాణం అయ్యారు.



## ఇసుక మేటల తొలగింపు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి గోదావరి నదిలో ఇసుక మేటల కారణంగా నదీ జలాలు అడుగంటి పోవడంతో ఆ మేటలను తొలగించే పనులను గురువారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. రాబోయే వేసవికాలంలో ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూసేందుకుగాను మేటల తొలగింపు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గత పాలకుల అసమర్థ నిర్ణయాల వల్ల వేసవి కాలం రాకముందే గోదావరి నదిలో నీరు లేక దాదాపుగా పూర్తిగా ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ సహకారంతో గోదావరి నదిలో ప్రొక్లైన్ ను స్వయంగా నడిపి ఇసుక మేటలు తోడి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజల నీటి అవసరాలు తీర్చాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే వెంట సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, నాయకులు గఫూర్, నజీమ్, ముబీన్, ప్రవీణ్ ఉన్నారు.



# వైభవంగా బుగ్గ రాజన్న మహా జాతర

## - స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని అడవి ప్రాంతంలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి మహా జాతర గురువారం వైభవంగా జరిగింది. మహా జాతర కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, వేర్వేరుగా నాయకులతో కలిసి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ పరమ శివుడి ఆశీస్సులు అందరికి అంది, పాడి పంట





లతో, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పుట్కాపు రాజిరెడ్డి మాట్లాడుతూ ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చారని వారికోసం దాతల సహకారంతో మహా అన్న దానం, నీటి వసతి లాంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, దూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల కోసం వాహన సదుపాయం కల్పించామన్నారు. మండలంలోని మానాల గ్రామంలోని శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి మహా జాతర, అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణి- మహేష్, మాజీ సర్పంచ్ ప్రభలత - మనోహర్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమిరి శంకర్, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగానర్సయ్య, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్య, మాడిశెట్టి ఆనందం, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్ తోపాటు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఆనాదలు కాదు అండగా మేమున్నాం...

## - అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక చేయూత

## - రూ. 25వేల నగదు, 50కెజిల బియ్యం అందజేత

## - జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రానికి చెందిన గోట్టి ముక్కుల కిషన్ గత నెలరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ ఆధ్వర్యంలో రూ.25వేల నగదు, 50కిలోల బియ్యంను ముదిరాజ్ సంఘ సభ్యులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ మాట్లాడుతూ... గొట్టిముక్కుల కిషన్ అనారోగ్యంతో మృతి చెందడంతో అతని భార్య పిల్లలు అనాధలుగా మారడంతో, విషయం తెలుసుకున్న గొడుగు శంకర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం సోషల్ మీడియాలో, వాట్సాప్‌లో అనాధలుగా మారిన చిన్నారులను ఆదుకోవాలని ముదిరాజ్ కుటుంబ సభ్యులను



కోరడంతో జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘ సభ్యులు స్పందించి ఎవరికి తోచిన విధంగా వారు సహాయం చేయడంతో రూ .25 వేల రూపాయలు జమ అయ్యాయని వాటితో పాటు 50 కిలోల బియ్యంను వారి భార్య పిల్లలకు గంభీరావుపేట మండల సంఘం అధ్యక్షతన అందజేయడం జరిగిందన్నారు. అనంతరం మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్ర బోయిన లక్ష్మణ్ మాట్లాడుతూ.. చిన్న వయసు లోనే ఆనారోగ్యంతో మరణించిన కిషన్ కుటుంబానికి అండగా మేమున్నాం అంటూ జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ కిషన్ కుటుంబానికి ఆర్థిక భరోసాతోపాటు ధైర్యాన్ని కల్పించినందుకు మండల కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే కాకుండా ఇంకా ముందు ముందు ప్రతి ఒక్కరికి జిల్లా కమిటీ మండల కమిటీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కిషన్ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు శివంది దేవయ్య మండల గౌరవ అధ్యక్షులు నగారపు దేవేందర్, ఈరవేని రమేష్, ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల నర్సయ్య, నామాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు చీకోడు నర్సింలు, మండల కమిటీ కోశాధికారి తోక దేవదాసు, సంఘ సభ్యులు దండ వేణి లక్ష్మణ్, అరిగే రమేష్, దండవేణి నర్సింలు, తదితరులు ఉన్నారు.

# త్రికుటాలయంలో అన్న ప్రసాద వితరణ

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ త్రికుటాలయము (పురాతన శివాలయం)లో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గుడి ఆవరణలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ పడగల మానస రాజు,మాజీ సర్పంచులు అంకారపు అనిత రవీందర్,మాజీ వార్డు సభ్యులు కోడం రమేష్, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరు రామ గౌడ్,రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి,కోడం శ్రీనివాస్,ఆలయ పూజారి దిడ్డి భాస్కర్,ఆసాని చంద్రారెడ్డి,ఆసాని మల్లారెడ్డి,ఆసాని లక్ష్మణ్ రెడ్డి, గంగ పూర్ణచందర్ రెడ్డి,కోడంసత్యనారాయణ,వెంకటరంగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

## - బావిలో పూడిక తీస్తుండగా ఘటన

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ఓల్లపు దేవరాజు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన నెలకొన్నది. బంధువులు తెలపిన వివరాల ప్రకారం.. ఉదయమే వ్యవసాయ బావిలో పూడిక తీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ శాక్‌కు గురయ్యాడు. సమాచారాన్ని తెలుసుకు న్న 108 సిబ్బంది అంబులెన్స్‌లో ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. పరీ క్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య లలిత ఇద్దరు కుమారులు ఉన్నారు.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టంకు సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# పొత్తూరి రాజయ్య జ్ఞాపకార్థం బెంచిల వితరణ

**సూర్య బోయినపల్లి**



స్తంభం పెల్లి సాయిబాబా ఆలయం వద్ద పొత్తూరి రాజయ్య జ్ఞాపకార్థం బెంచీలు వితరణ చేశారు. బోయినపల్లికి చెందిన కీర్తిశేషులు పొత్తూరి రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు పొత్తూరి సురేష్ బాబు, కుమార్తె మమత, శ్రీలత బెంచీలు వితరణ చేయడం జరిగిందని తెలిపా రు. వారిని పలువురు అభినందించారు.

# పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పి అఖిల్ మహాజన్

**సూర్య బోయినపల్లి**




ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాటు చేశామని సిరిసిల్ల ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు. బోయినపల్లి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ కొనసాగుతున్న విధానాన్ని, భద్రత చర్యల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను పటిష్ఠ బందోబస్తు మధ్య తరలిస్తామని ఎస్పీ తెలిపారు. స్థానిక ఎస్సై పృథ్వీధర్ గౌడ్, ఏఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

# అదనపు కట్నం కోసం వేధింపులు

## - భర్తకు ఏడాదిన్నర జైలు శిక్ష, 3,000/-రూ జరిమానా

**సూర్య ముస్తాబాద్**

అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ. 3000/-ల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ముస్తాబద్ ఎస్.ఐ మాట్లాడుతూ సిద్దిపేట మండలం పుల్లూరు గ్రామానికి చెందిన వనమా యాదగిరికి ముస్తాబద్ గ్రామనికి చెందిన వనమా లక్ష్మితో 1996 సంవత్సరంలో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు అబ్బాయిలు సంతానం కలుగగా, కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేదింపులకు గురిచేసేవాడు.వేధింపులు భరించలేక 2015 సంవత్సరంలో ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో వనమా యాదగిరిపై ఫిర్యాదు చేసింది. పోలీసులు వనమా యాదగిరిపై కేసు నమోదు చేసి కోర్టులో అప్పటి SI మారుతి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యుషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా ముస్తాబాద్ ఎస్.ఐ.గణేశ్,CMS ఎస్.ఐ.శ్రావణ్, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ ఐదుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## - 81.12 శాతం పట్టభద్రుల పోలింగ్ నమోదు -100 శాతం ఉపాధ్యాయ పోలింగ్ నమోదు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా ముగిసింది. ఎస్సై






సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి పట్టబద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు తమ ఓటును వినియోగించుకున్నారు. ఎవస్పీ శేషాద్రినిరెడ్డి. సీఐ వెంకటేశ్వర్లు తో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలో మొత్తం 382 పట్టభద్రులు ఓటర్లు ఉండగా 315 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.12 శాతం కాగా, 18 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 18 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 100 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. మాజీ ఎంపీపీ గంగం స్వరూపారాణి-మహేష్ దంపతులు, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

జగిత్యాల
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## - జిల్లాలో టీచర్స్ 92.43, పట్టభద్రులు 70.46 శాతంగా నమోదు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరిగింది. జిల్లాలో మొత్తం 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 51 పట్టభద్రుల, 20 ఉపాధ్యాయుల కోసం కేటాయించారు. జగిత్యాల జిల్లాలో మొత్తం పట్టభద్రుల ఓటర్ ల సంఖ్య 35,281 ఉండగా పురుషులు 21,667, మహిళలు 13,667 మంది ఉన్నారు. సాయంత్రం 4 గంటల వరకు వీరిలో పురుష ఓటర్లు 15368 మంది, మహిళలు 9491 ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తంగా 24859 కాగా పట్టభద్రుల ఓట్ల శాతం 70.46గా నమోదు అయ్యింది. ఉపాధ్యాయుల ఓటర్స్ మొత్తం 1760 గాను పురుషులు 1232 మంది,







మహిళలు 537 మంది ఉన్నారు. వీరిలో పురుష ఓటర్లు 1152, మహిళా ఓటర్లు 483 మొత్తంగా 1635 కాగా ఉపాధ్యాయుల ఓట్ల శాతం 92.43గా నమోదైంది. జిల్లాలో ఉపాధ్యాయుల, పట్టభద్రులను కలిపి ఓట్ల శాతం 71.51గా నమోదయ్యింది.

**- ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు**

జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాణీపేట్ హై స్కూల్లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వేరు వేరుగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కోరుట్లలో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఓటు వేశారు. జగిత్యాలలోని పోలింగ్ స్టేషన్ నం. 188 లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దంపతులు తమ ఓటు వేశారు.

**- పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ఇబ్బందులు**

జిల్లాలో పోలింగ్ కేంద్రాల వద్ద దివ్యాంగుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేయక పోవడం వల్ల ఓటు వేయడానికి వచ్చిన దివ్యాంగ పట్టభద్రులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వారి వెంట వచ్చిన సహాయకులను పోలింగ్ కేంద్రంలోకి అధికారులు అనుమతించక పోవడంతో నేల మీద పాకుతూ వెళ్లి ఓటు వేసే దుస్థితి నెలకొంది. జిల్లా కేంద్రంలోని పురాణిపేట్ పోలింగ్ కేంద్రంలో గణేష్ అనే దివ్యాంగ ఓటరు పోలింగ్ కేంద్రం వరకు తన ద్విచక్ర వాహనంపై వచ్చినా అక్కడి నుండి మెట్లు ఎక్కి పోలింగ్ కేంద్రానికి చేరుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అంతేకాకుండా పక్షావాతం వంటి వివిద రుగ్మతలతో బాధపడుతున్న ఓటర్ల వాహనాలను పోలింగ్ కేంద్రాలకు అనుమతించకపోవడం పట్ల పలువురు అసంతృప్తి వెళ్లిబుచ్చారు. ఎం.డి సమీయుద్దీన్ అనే 83 సంవత్సరాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు తన కుమారుడు ముదాశీర్ సహాయంతో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానం మాదే

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల అర్బన్**



ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ సిట్టింగు స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మాజీ మంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాణిపేట పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు ఉమ్మడి జిల్లాలో పోలింగును చూస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయంగా కనిపిస్తుందన్నారు. ఎప్పటికప్పుడు పోలింగు సరళని జీవన్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్సీ వెంట కొత్త మోహన్, గాజుల రాజేందర్, వల్లెపు మొగిలి, గౌతమ్ రెడ్డి, చిట్ల అంజన్న, బింగి రవి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని 202 బూత్‌లో జరి గిన పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ ఎటు వంటి అవంతరాలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం పట్టభద్రులు 595 మంది ఉండగా 437 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు మొత్తంగా 73.45% పట్టబద్రుల ఓట్లు పోలయినాయి. ఉపాధ్యాయుల వారీగా ఓట్లు మొత్తం 25 ఉండగా 24 మంది తమ ఓటు హక్కు వినియోగించుకొని 96% ఓట్లు నమోదయినాయి. ఉదయం నుండి పట్టబద్రులు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి సంఘటనలు జరగకుండా బీర్పూర్ మండల ఎస్సై కుమార్ స్వామి ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించారు.

## ఘనంగా మండలంలో జాతర మహోత్సవాలు

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, భారాస నియోజక వర్గ ఇంచార్జి**

**సూర్య-కథలాపూర్**



మండలంలోని పోతారం గ్రామంలో శ్రీ లోంక రామేశ్వర స్వామి, అంబారి పేటలో శ్రీ ఓంకారేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా జరిగింది. ఈ జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్, భారాస వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెలిమేడ లక్ష్మి నరసింహ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమలు వేరు వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటీ నిర్వాహకులు వీరికి పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ఘనంగా శాలువలతో సన్మానించారు. జాతరలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, బారాస పార్టీ నాయకులు ఉన్నారు.



## రాయికల్‌లో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

**సూర్య,రాయికల్**



రాయికల్: మండల కేంద్రంలో గురువారం జరిగిన పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాయికల్ మండల వ్యాప్తంగా 2175 పట్ట భద్రుల ఓటర్లకు 1577 మంది ఓటు హక్కు వినియోగించుకోగా,72.50శాతం పోలింగ్ నమోదు అయింది. 66 మంది టీచర్స్ గాను 66 మంది ఓటు హక్కు వినియోగించి 100 శాతం పోలింగ్ నమోదు అయింది. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయికల్ ఎస్సై సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్ గ్రాడ్యుయేషన్ ఎన్నికల సందర్భంగా రాయికల్ పట్టణంలోని పోలింగ్ స్టేషన్‌ను పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం పోలింగ్ శాతాన్ని తెలుసుకున్నారు. మీరు వెంట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి పట్టణ అధ్యక్షులు మ్యా కల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,యూత్ నాయకులు మహిపాల్ రెడ్డి, దివాకర్ రెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముక్తేశ్వర స్వామి రథోత్సవం

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని ముత్తునూర్ గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముక్తేశ్వర స్వామి రథోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎడ్లపల్లి రాజశేఖర్ శర్మ వేద మంత్రోచ్చారణలతో అన్ని రకాల పూల మాలలతో అలంకరించిన రథం పై శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆశీనులు గావించారు. భక్తులు స్వామి వారి రథం దగ్గర టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని వాడవాడల భక్త జన సందోహం మద్య శివ నామ స్మరణతో భక్తులు పోటాపోటీగా రథన్ని ముందుకు లాగుతూ రాథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సంగ తిరుపతి, మాజీ సర్పంచ్ అనుమాల తిరుపతి,గోల్ల సత్తయ్య,గంగపుత్ర సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పట్టభద్రుల, ఉపాద్యా ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల ప్రిసేడింగ్ అధికారి మహమ్మద్ ఫైజాన్ తెలిపారు. పట్టభద్రుల ఓట్లు 863 గాను 631,ఉపాద్యాయ ఓట్లు 23కు 20 ఓట్లను ఓటర్లు వినియోగించుకోగా బ్యాలెట్ ఓట్ల ద్వారా 12 ఓట్లు వచ్చా యని ఆయన తెలిపారు.కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు భాజాపా అభ్యర్థులదే

**సూర్య-కథలాపూర్**



ఉపాద్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజాపా అభ్యర్థులే గెలవబోతున్నారని బిజెపి వేములవాడ నియోజ క వర్గ నాయకులు చెన్న మనేని వికాస్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించిన ఆనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశం కోసం ధర్మము కోసం పట్టభద్రులు,ఉపాద్యాయులు బిజెపి పార్టీ వైపే ఉన్నారని,ఈ ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులు గెలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెన్నమనేని దీప,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి, రాచమడుగు వేంకటేశ్వర రావు, కాశోజి ప్రతాప్, గాంధారి శ్రీనివాస్, అల్లూరి బాపు రెడ్డి,కథలాపురం మహేష్, రాజ ప్రసాద్, గడ్డం జీవన్ రెడ్డి పిడుగు ఆనంద రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

**సూర్య మల్లాపూర్**



ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటల వరకు సాగింది. చివరి గంట వ్యవధిలో ఎక్కువగా క్యూ కట్టారు. 4 గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్నవారికి మాత్రమే ఓటు వేసేందుకు అధికారులు అనుమతిచ్చారు. ఉపాధ్యాయులు 19 మంది, పట్టభద్రులు 778 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.





# సుల్తానాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

## - పోలింగ్ తీరును పరిశీలించిన కలెక్టర్ - బారులు తీరిన యువ పట్టభద్రులు

**సూర్య- సుల్తానాబాద్**

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికకు గురువారం నిర్వహించిన పోలింగ్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుండి పట్టభద్రులు, ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు బారులు తీరారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కాతోపాటు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న పట్టభద్రు



లు, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా మాట్లాడుతూ జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాలలో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగిందని, సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించామని అన్నారు.కరీంనగర్ రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరీ నరేందర్ రెడ్డిలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ రామచందర్ రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రామగుండంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## - క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని108 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగినట్లు చెప్పారు. రామగుండం పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, గోదావరిఖని పట్టణంలోని సేక్రెడ్ హార్ట్ స్కూల్, మంచిర్యాల జోన్ పరిధిలో లక్షెట్టిపేట జెడ్పిహెచ్ఎస్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను సీపీ క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికలు జరుగుతున్న



తీరును స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరిగిందని, కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది మొత్తం 560 మందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనియ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు, భద్రతా చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సీపీ వెంట కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేన రెడ్డి, ఆర్ఐ సంపత్ తదితరులు ఉన్నారు.

# కమాన్ పూర్, రామగిరి మండలాల్లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

## - ఓటు వినియోగించుకున్న సింగరేణి డైరెక్టర్ కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్, రామగిరి మండలాల్లో గురువారం కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. రామగిరి మండలంలోని రత్నపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల రెండు బూతులు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు 1265 ఉండగా పురుషులు 563 మంది, మహిళలు 338 మంది కలుపుకొని 901 ఓట్లు పోల్ అయ్యాయి. టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు 41 ఉండగా పురుషులు 19 మంది, మహిళలు 17 మంది కలుపుకొని 36 ఓట్లు పోల్ అయ్యాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్ పి నాయకులు తమ అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్య ర్థించారు.



సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కమాన్ పూర్ మండలంలో పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 867 మంది ఉన్నారు. ఇందులో 679 మంది పట్ట భద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 188 మంది ఓటు హక్కును వినియోగించు కోలేదు. ఓటు హక్కు వినియోగించుకున్న వారిలో పురుష ఓటర్లు 377 మంది, మహిళా ఓటర్లు 302 మంది వినియోగించుకున్నారు. ఓటింగ్ శాతం 78.31 గా నమోదైంది. గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ నూకతోటి ప్రసాదరావు, రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్, తహసీల్దార్ పి.సుమన్, ఆర్ఐ మహేష్‌లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.



# శ్రీశైలం ఎమర్జెన్సీ సొరంగం సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ సిబ్బంది

**సూర్య, సెంటినరీ కాలనీ**

సహాయక చర్యల్లో సింగరేణి రెస్క్యూ సిబ్బంది సింగరేణి సంస్థకు చెందిన రెస్క్యూ బృందాలు శ్రీశైలం ఎమర్జెన్సీ సొరంగం సహాయ పనుల్లో పాల్గొనుటకు బయలుదేరి వెళ్ళాయి. ప్రమాద ఘటన జరిగిన వెంటనే సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు 16 మంది తో కూడిన రెస్క్యూ బృందం టన్నెల్ వద్దకు చేరుకుని సహాయక పనుల్లో నిమగ్నమయ్యాయి. అలాగే ఈరోజు 100 మంది సభ్యులతో



కూడిన రెస్క్యూ సిబ్బంది నాలుగు వాహనాలలో శ్రీశైలం ఎస్.ఎల్.బి.సి టన్నెల్ వద్దకు బయలుదేరి వెళ్లాయి. ఈ సహాయక పనులలో పాల్గొనడానికి రామగుండం రెస్క్యూ స్టేషన్, మందమర్రి, భూపాలపల్లి, కొత్తగూడెం నుండి సింగరేణి రెస్క్యూ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఈ ఘటనపై సంస్థ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# ఎలిగేడులో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**సూర్య ఎలిగేడు**



ఉమ్మడి కరీంనగర్, మెదక్ నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీలకు గురువారం ఎలిగేడులో జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎలిగేడు మండలంలోని 12 గ్రామాల పరిధిలో 882 మంది పట్టభద్రులు, 13 మంది ఉపాధ్యాయుల ఓట్లు ఉన్నాయి. ఈరోజు జరిగిన పోలింగ్‌లో 665 మంది పట్టపద్రులు, 13 మంది ఉపధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఏమ్మెల్సి ఎన్నికల చిత్రాలు..

## - వికలాంగుల అవస్థలు - పోలింగ్ కేంద్రం వద్ద విల్ చైర్ లేవు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి జిల్లా హై స్కూల్‌లో ఏమ్మెల్సి ఎన్నికలకు ఓటు వేయడానికి వచ్చిన వికలాంగులకు అవస్థలు పడ్డారు.



- ఓటు వేయడానికి వస్తున్న వికలాంగుడు శ్రీనివాస్‌ని ఎత్తుకున్న కానిస్టేబుల్ సతీష్



- ఇంటి నుండి విల్ చైర్ తీసుకు వచ్చిన వికలాంగుడు రవికుమార్

# పోలింగ్ తీరును పరిశీలించిన ఎమ్మెల్యే

**సూర్య ఎలిగేడు**



ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజాంబాద్,అదిలాబాద్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను గురువారం సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువత, విద్యావంతులు, ఉద్యోగులు సక్రమంగా వినియోగించుకున్నారని, పోలింగ్ సరళి, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు,కాంగ్రెస్ పార్టీ, మండల అధ్యక్షుడు శ్యామ రాజేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శి దిగ్యాల సంతోష్ రావు, బుర్ల సత్యనారాయణ, పల్లెల వెంకటేష్,మాజీ సింగిల్ విండో చైర్పర్సన్ సుధాకర్ రెడ్డి, కొండ తిరుపతి గౌడ, వెంకటేశ్వర రావు,ఆకుల హరీష్,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 8 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగింది ఓటర్లు తమ ఫోటో హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రమేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. నిర్వాహకులు నైట్ క్రికెట్ సర్కిల్ టోర్నమెంట్ ను పిడుగు రాజు, పెగడపల్లి రాఖీ, ఎరువురాళ్ల శ్రీధర్, పిడుగు విష్ణు, ఆవుల విజయ్‌ల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో విజేత టీంగా లింగాల రాజేందర్ టీం గెలుపొందింది. బహుమతి అందజేశారు. నిర్వాహకులు పల్లె నారాయణ, సిరివెన్నెల రాజు, వేణు, ఫిల్లింగ్ స్టేషన్ ఎట్ల పవన్ కళ్యాణ్, తాళ్ల సురేష్, డీలర్ మల్లేష్, బైరి అంజయ్య గౌడ్, అన్నవేళ మల్లేష్, లింగాల కుమార్, దాడి ఎల్లయ్య, పెంచికల్ పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మలమూడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత దేశంలో ఎంపీ సీట్లు తగ్గిస్తే దేశం విచ్ఛిన్నం అవుతుంది..

**- నిధులు తీసుకెళ్లినా భరిస్తున్నాం.. సీట్లు తగ్గిస్తే ఎవరూ ఊరుకోరు..**

**- 1971 సెన్సెక్స్??? ఆధారంగానే ఎంపీ స్థానాల పునర్విభజన జరుగుతుందేమో..**

**- అందుకే హెూం మంత్రి అమిత్‌షా సీట్లు తగ్గవని ప్రకటించారనుకుంటా..- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దక్షణాది రాష్ట్రాల్లో పునర్విభజనలో భాగంగా పార్లమెంట్ సీట్లు తగ్గిస్తే దేశం విచ్ఛిన్నం అవుతుం దని మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయినపల్లి వినోద్‌కుమార్ అభిప్రాయపడ్డారు. గురువారం కరీంనగర్‌లోని వాణీనికేతన్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న వినోద్‌కుమార్ అనంతరం స్థానిక మీడియాతో మాట్లాడారు. దక్షిణ భారత దేశంలో జనభా లెక్కల ప్రకారం పార్లమెంట్ సీట్లు తగ్గిస్తే ఎవ్వరు ఊరుకోరని అన్నారు. అయితే, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వాఖ్యల ప్రకారం చూస్తే సీట్లు తగ్గించే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం లేదని అనుకోవల్సి వస్తోందన్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజక వర్గాల పునర్విభజన చేపడితే ఉత్తరాదికంటే దక్షిణ భారతంలో సీట్లు తగ్గుతాయని తమిళనాడు సీఎం స్టాలిన్ చేసిన ప్రతిపాదనలో వాస్తవం ఉందన్నారు. దీనిపై అఖిలపక్షాన్ని కూడా ఏర్పా టు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. స్టాలిన్‌తో పాటు చంద్రబాబు మరింత ముందుకెళ్లి సీఎంలు ఎక్కువ మంది పిల్లల్ని కనాలని దక్షిణ భారత దేశ పౌరులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. పార్లమెంట్ స్థానాల పునర్విబజనలో దక్షిణ భారత దేశంలో సీట్లు తగ్గుతాయని స్టాలిన్ చెప్పిన విషయంలో వాస్తవం ఉందని, అలాగే సీట్లు తగ్గవని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా చెప్పిన విషయంలోనూ వాస్తవం ఉందని అన్నారు. ఎందుకంటే 1971లో డిలీమిటేషన్ ప్రకటించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ అప్పట్లోనే దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గుతుందన్న విషయాన్ని గమనించి రాజ్యాంగ సవరణ చేశారని, 20 ఏండ్ల వరకు 1971 సెన్సెక్స్??? ప్రకారమే



పార్లమెంట్ స్థానాలు కొనసాగాలని రాజ్యాంగ సవరణ తెచ్చారని అన్నారు. 2001లో వాజ్‌పాయ్ ప్రభుత్వం మరో ఈ రాజ్యాంగ సవరణను 25 ఏండ్ల వరకు కొనసాగేలా సవరణ చేసిన విషయాన్ని మాజీ ఎంపీ వినోద్‌కుమార్ గుర్తు చేశారు. 2026తో ఈ గడువు ముగుస్తుందని, తిరిగి రాజ్యాంగ సవరణ చేసే ఉద్దేశంతోనే దక్షిణ భాతర దేశంలో పార్లమెంట్ సీట్లు తగ్గవని ప్రకటన చేసి ఉంటారని తాను భావిస్తున్నానని స్పష్టం చేశారు. జనాభా లెక్కల ప్రకారం దక్షిణ రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని తమిళనాడు సీఎం స్టాలిన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్న వాఖ్యలు కరెక్టేనని తెలిపారు. అదే విధంగా అమిత్ షా సీట్లు తగ్గవని చేసిన ప్రకటనలు కూడ కరెక్టేనని అనుకొవచ్చునని అయితే దానికి గతంలో చేసిన రాజ్యాంగ సవరణను కొనసాగించాలన్నారు. 2026లో మరోసారి రాజ్యాంగ సవరణ చేసి పార్లమెంట్ సీట్ల పెంపు విషయంలో 1971లోని నిష్పత్తి కొనసాగించాలన్న ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని తాను భావిస్తున్నానని తెలిపారు. అందుకే అమిత్ షా అలాంటి ప్రకటనలు చేశారని అనుకుంటున్నట్లు తెలిపారు. అలాంటి చట్టానే కేంద్ర ప్రభుత్వం 2026లో తీసుకువస్తుందని భావిస్తున్ననని పేర్కొన్నారు. ఇదే జరిగితే పార్లమెంట్‌లో సీట్లు పెరిగిన కూడ 1971లోని నిష్పతిలోనే సీట్లు పెరుగుతాయని తెలిపారు. జనాభాతో సంబంధం లేకుండా 1971లోని సెన్స్??న్ను బేస్ సంవత్సరంగా తీసుకుంటారని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు. హెూం మంత్రి ఇప్పుడొక మాట అని మళ్లీ రేపు ఇంకోక మాట చేస్తే తప్పకుండా దక్షిణాది రాష్ట్రాలు ఊరుకొవని, రాష్ట్రాల జనాభా సంఖ్య ఆదారంగా పార్లమెంట్ సీట్లు కేటాయిస్తామంటే దేశ విచ్ఛినానికి బీజేపీ నాంది పలుకుతుందని ఆరోపించారు. ఇప్పటికే ఆర్థికంగా దక్షణ భారతదేశం నుంచి డబ్బులు తీసుకొని పొయి ఉత్తర దేశానికి పెడుతున్నారన్న ఓ వాదన ఉందన్నారు. అది తాను అంటున్నది కాదని ఈ విషయాన్ని నీతిఆయోగ్, ప్లానింగ్ కమిషన్ కూడ చెప్పుతున్నాయన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.100 కేంద్రానికి ఇస్తే తిరిగి రూ.49 మాత్రమే తెలంగాణకు ఇస్తుందన్నారు. అదే ఉత్తరప్రదేశ్ రూ.100 కేంద్రానికి ఇస్తే ఆ రాష్ట్రానికి రూ.499 ఇప్పున్నదని, అలాగే బీహార్ రూ.100 కేంద్రానికి ఇస్తే వారికి రూ. 600 తిరిగి ఇస్తున్నదని అన్నారు. దక్షిణ భారతంలోని డబ్బులు ఉత్తర భారత దేశానికి తీసుకపోతున్నారని అయినా ఒకే దేశంగా భావించాల్సి వస్తోందన్నారు. అదే పార్లమెంట్ సీట్లు తగ్గిస్తే ఎవ్వరు ఊరుకొరని స్పష్టం చేశారు.పట్టభద్రుల సమస్యలకు పరిమితం కాకుండా, విద్యా విధానంపై, నైపుణ్యత పెంచే విషయంపై ఎమ్మెల్సీలు గెలవాల్సినా అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో నూతన ఓరవడిలో విద్యా విధానం కొనసాగించాల్సినా అవసరం ఉందన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులు వినోద్‌కుమార్ వెంట ఉన్నారు.

## ఇంటి ముందు తెగిపడిన విద్యుత్ వైర్.

**- తల్లికొడుకులకు తీవ్ర గాయాలు**

**-సెస్ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న స్థానికులు**

**సూర్య కోనరావుపేట(**



ఇంటి ముందు విద్యుత్ వైర్ తెగిపడడంతో తల్లి కొడుకులకు తీవ్ర గాయాలైన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన బొడ్డు మహిపాల్,సుమ దంపతుల కుమారుడి అద్విక్ (7) ఉదయాన్నే లేచి ఇంటి బయటకు వచ్చాడు. ఆడుకుంటూ ఉండగా ఇంటి ముందు ఉన్న కరెంట్ స్థంభం పై విద్యుత్ మెయిన్ వైర్ తెగి కింద పడింది. అద్విక్ విద్యుత్ వైర్ ను చేతితో పట్టుకోవడంతో ఒక్కసారిగా షాక్ తగిలింది. గమనించిన తల్లి సుమ కొడుకును కాపాడబోయి ఇద్దరికీ కరెంట్ షాక్ తగలడంతో బాలుడు తండ్రి మహిపాల్ వారిని కాపాడే ప్రయత్నం చేసి హెల్పర్ కు సమాచారం ఇవ్వడంతో ట్రాన్స్ఫార్మర్ నుంచి కరెంట్ సరఫరా నిలిపివేశాడు. దీంతో విద్యుత్ షాక్కు గురైన తల్లి కొడుకుల చేతులు కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు వారిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పిటల్కు తరలించారు. అక్కడినుండి బాలుడిని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ హాస్పిటల్కు తరలించగా ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు తెలిపారన్నారు. అయితే ఇదంతా సెస్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో లూజ్ వైర్లు ఉన్నాయని కొత్త కరెంటు పోల్ ను ఏర్పాటు చేసి ఏళ్లు గడుస్తున్న సెస్ సిబ్బంది అధికారులు విద్యుత్ తీగలను సరి చేయలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు విద్యుత్ బకాయలు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను, విద్యుత్ వైర్లను తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న వైర్లను తొలగించి సరి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అంగరంగ వై వైభవంగా శివపార్వతుల కళ్యాణం.

**- కళ్యాణ మహెూత్సవములో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం ఏనుగల్ గ్రామంలోని శివాలయములో శివపార్వతుల కళ్యాణం గురువారం రోజున రంగ రంగ వైభవంగా జరిగింది. ఈ మహెూత్సవములో గ్రామ ప్రజలతో పాటు చుట్టూ పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మహెూత్సవములో ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొనగా ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలపై స్వామివారి కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. శివపార్వతుల కళ్యాణ మహెూత్సవములో మండల ప్రముఖులు సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్. అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, మోకిలే విజేందర్, ఫోన్ చేట్టి రాకేష్, చిర్రం ర్రం తిరుపతి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టే ప్రభాకర్, నాగం కుమార్, పులి సత్యం, భీమరాజు కనకరాజు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## చెరువులో పడి బర్ల కాపరి మృతి

**సూర్య బీర్పూర్**



తుంగూరు గ్రామానికి చెందిన ఉయ్యాల రాజన్న (60 )ప్రమాదవశాత్తు గ్రామ శివారు చెరువులో జారి పడి మృతి చెందాడు. బుధవారం ఇంట్లో నుండి వెళ్లిన మృతుని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు వెతకగా గురువారం అరగుండల చెరువు నీటిలో శవమై తేలినట్టు గుర్తించారు. మృతుని తమ్ముడైన ఉయ్యాల చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ రవీందర్ తెలిపినారు.

## పట్టభద్రుల స్థానానికి 68.5 శాతం, ఉపాధ్యాయుల స్థానానికి 94.42 శాతం పోలింగ్

**- పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా**

**సూర్య-గోదావరిఖని:**



పెద్దపల్లి జిల్లాలో ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా తెలిపారు. ఈ మేరకు గురువారం మహేష్ దత్ ఏక్కా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న పట్టభద్రుల, టీచర్స్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 50 పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షించామని చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగిందని, గ్రాడ్యుయేట్స్ ఎన్నికల్లో పురుషులు 13,098 మంది, మహిళలు 8,160 మొత్తం 21,259 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 68.50 శాతం పోలింగ్ జరిగినట్లు చెప్పారు. టీచర్స్ ఎన్నికల్లో పురుషులు 611 మంది, మహిళలు 438 మొత్తం 1,049 మంది ఓటర్లు ఓటు వేయగా 94.42 శాతం పోలింగ్ జరిగినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కరీంనగర్ లో ఉన్న రిసెప్షన్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లను తరలించామని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ రామగుండం లోని సేక్రేడ్ హర్ట్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఏక్కా వెంట రామగుండం తాహసిల్దార్ కుమారస్వామి, ఇతర అధికారులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు.

**- వెల్లి విరిసిన పట్టభద్రుల చైతన్యం. - 76 శాతం పోలైన ఓట్లు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల తీరు ప్రశాంతంగా ముగిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల చైతన్యం వెల్లి విరిసింది.అధిక సంఖ్యలో ఓటు వేయడానికి పట్టభద్రులు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. పట్ట బద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 245,246 పోలీగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 1538 ఓటర్లకు గాను 1168 ఓట్లు పోలయ్యాయి. సుమారు మండలంలో 76% పోలయ్యాయి. అదేవిధంగా మండలంలోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 21 కి గాను అందులో 20 పోలైనట్లు అధికారులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటింగ్ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు మంచినీటి వసతి, నీడ, మెడికల్ ,తదితర సౌకర్యాలు కల్పించారు. వికలాంగులు ఓటు వేయడానికి వీల్ చైర్ సౌకర్యం కల్పించారు.పోలింగ్ కేంద్రం వద్ద నూతన చట్టం 163 సెక్షన్ అమలు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై సులువ వెంకటేష్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని సెక్టర్ ఆఫీసర్, స్థానిక తహసిల్దార్ జగదీశ్వరరావు, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి లు ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ సరళిని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు. ఓటింగ్ వచ్చే పట్టభద్రులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో గణనీయంగా తమ ఓటు హక్కును పట్టభద్రులు వినియోగించుకోవడం గమనార్థం.

# ప్రశాంతంగా ముగిసిన మ్మెల్సీ ఎన్నికలు

**- సతి సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే**

**- ఎండను సైతం లెక్కచేయకుండా ఓటు వేసిన ఓటర్లు**

**సూర్య - మానకొండూర్**

కరీంనగర్,నిజామాబాద్,అదిలాబాద్,మెదక్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. మానకొండూరు మండల వ్యాప్తంగా 66.06% ఓటింగ్ నమోదయింది మొత్తం 3548 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా 2344 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఓటర్లు మొత్తం 40 మంది ఉండగా 45 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మైక్రో అబ్జర్వర్ మింద ప్రేరిత్,జోనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఉదయం ఓటింగ్ మందకోడిగా సాగిన మధ్యాహ్నం నుండి చివరి వరకు పుంజుకుంది. అధికారులు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల కోసం మూడు ఓటింగ్ బూత్ కేంద్రాలను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



ఓటర్ల కోసం ఒక ఓటింగ్ బూత్ కేంద్రాన్ని ను ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగియడంతో బ్యాలెట్ బాక్స్ లను సీజ్ చేసిన అనంతరం స్ట్రాంగ్ రూములకు పోలీస్ బందోబస్తుతో తరలించారు.మానకొండూర్ శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సతీసమేతంగా ఓటు వేశారు.ఓటు వేసేందుకు ఉదయమే డాక్టర్ కవ్వంపల్లి తన సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. పటభద్రులైన ఓటర్లతో కలిసి క్యూలైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పోలింగ్ సరళిని పరిశీలించారు. ఇబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మానకొండూర్ సిఐ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో 10 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. వచ్చే నెల మార్చి 3న ఎమ్మెల్సీ అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.



# చిగురుమామిడిలో 66.50శాతం పట్టభద్రుల పోలింగ్

**- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 96.7శాతం నమోదు - చిగురుమామిడిలో బిజెపి, కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప ఉద్రికత**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. చిగురుమామిడి మండలంలోని 17గ్రామాలకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పట్టబద్రులకు మూడు పోలింగ్ బూత్‌లను, ఉపాధ్యాయులకు ఒక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. మండలంలో 2230పట్టుబద్రుల ఓట్లుకు 275 పోలింగ్ బూత్ లో 775ఓట్లకు 522ఓట్లు నమోదు కాగా,276బూత్ లో 862ఓట్ల గాను 579ఓట్లు పోలైనయి,277 బూత్‌లో 593ఓట్లు గాను 382ఓట్లు నమోదయ్యాయి.మొత్తం చిగురు మామిడి మండలంలోని మూడు బూత్‌లలో



కలిసి పోలింగ్ పట్టుబద్రులు 2230ఓట్ల గాను 1483ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.మండలంలో పట్ట బద్రుల ఓటింగ్ శాతం 66.50 శాతం,ఉపాధ్యాయుల 163 పోలింగే బూతుల 51ఉపాధ్యాయుల ఓట్లలో పోలైన 49ఓట్లు పోలయ్యాయి.మండలంలో ఉపాధ్యాయ ఓట్ల పర్సెంటేజ్ 96.07శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది.ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చిగురు మామిడిలో ఎన్నికల పరిస్థితిని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.ఎవరికి వారే తామగెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఓటింగ్

**- ఓటు వేయడానికి నాలుగు గంటలు నిరీక్షణ**

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తోపాటు టీచర్స్ ఎమ్మెల్సీల ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మూడు బూతుల్లో రెండిట్లో గ్రాడ్యుయేట్స్ ఒకదాంట్లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి మందకోడిగా ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నం వరకు పుంజుకుంది పోలింగ్ ముగిసే 4 గంటల సమయానికి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీకి 52% పోలింగ్ కాగా టీచర్స్ ఎమ్మెల్సీ కి 92.71 శాతం నమోదయింది.

**- నాలుగు గంటల పాటు నిరీక్షణ**



గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీకి జమ్మికుంటలో మొత్తం 3177 మంది ఓటర్లు ఉండగా వీరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేవలం మూడు బూతులు మాత్రమే కేటాయించారు ఓటర్లు సైతం చివరకు ఓటు వేద్దామని మధ్యాహ్నం రెండు గంటలకు ఓటింగుకు బయలుదేరి రావడంతో డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద వందలాది మంది బారులు తీరారు. నాలుగు గంటల వరకు క్యూ లైన్ లో ఉన్న వారందరికీ అధికారులు ఓటు వేయడానికి అనుమతినిచ్చారు. ఓటు వేయడానికి సుమారు మూడు నుండి నాలుగు గంటలు సమయం పట్టడంతో మహిళలు తమ చంటి పిల్లలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని గమనించి జమ్మికుంట తాసిల్దార్ రమేష్ బాబు సిఐ రవీలు పోలింగ్ వేగంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. నాలుగు గంటల తర్వాత కూడా క్యూలైన్లో ఉన్న సుమారు 500 మంది వరకు ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఓటింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉన్నది. పోలింగ్ బూత్‌ను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సందర్శించగా స్థానిక సీఐ వరగంటి రవి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**సూర్య, ఇల్లందకుంట**

కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు గురువారం జరిగిన పోలింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. టీచర్స్ గ్రాడ్యుయేట్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇల్లందకుంట మండలంలో గ్రాడ్యుయేట్స్ మొత్తం ఓట్లు 1182 కాగా పోలింగ్ అయిన ఓట్లు 825, పోలింగ్ శాతం 69.79% నమోదయిందని అధికారులు తెలిపారు. టీచర్ ఎమ్మెల్సీ మొత్తం ఓట్లు 41 కాగా 40 మంది టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. మార్చ్ 3 నుండి ఓట్ల లెక్కింపు జరిగి 8న తుది ఫలితాలు వెలుపడతాయన్నారు.

## ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**- ఎక్కటి రఘుపాల్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం శ్రమించిన, సహకరించిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి పేరుపేరున వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా అడుగడుగునా పార్టీకి సహకరించిన వారికి అభినందించారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల కరినగర్ గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ E/M ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి శ్రీ సరస్వతీ విద్యాపీఠం జ్యేష్ఠ కార్యకర్త, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి 17వేల రూపాయల విలువ గల పుస్తకాలను బహుమతిగా అందజేశారు.ఇందుకుగాను పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ళ సత్య విద్యాసాగర్, తాటి రాజేశ్వరరావు, చందా సుధాకర్, శ్రీరాం మొండయ్య, కేశెట్టి మహేష్, బన్నా సుధాకర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## వీణవంకలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో గురువారం ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. వీణవంక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కు ఒకటి, పట్టభద్రుల ఎమ్మెల్సీకి రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం వరకు మందకొడిగా సాగిన పోలింగ్ తరువాత పట్టభద్రులు భారీగా తరలిరావడంతో భారీ క్యూ లైను కట్టారు. పోలింగ్ సమయం 4 గంటలకు పూర్తి అయినా లోపల భారీ క్యూ లైన్ ఉంది. సాయంత్రం ఏడు గంటల వరకు పోలింగ్ జరిగింది. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సిఐ తిరుపతి పటిష్ట బందోబస్తు చేపట్టారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వీణవంక మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 85.12 శాతం, పట్టభద్రుల ఎమ్మెల్సీ 65.35 శాతం పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఓటుహక్కు వినియోగించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**




గంగాధర మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు హక్కును గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ కు సమీపంలో పార్టీ కార్యకర్తలను కలుసుకున్నారు.ఈ సందర్భంలో బీజేపీ, ఇండిపెండెంట్ కార్యకర్తలు ఎమ్మెల్యేకు అభివాదం తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న సిపిఎస్ నాయకులు

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్,ఆదిలాబాద్,నిజామాబాద్,మెదక్ నియోజకవర్గాల ఉపాధ్యాయ గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ సతీమణి హన్మండ్ల లావణ్యతో కలిసి గురువారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన స్వగ్రామం గునుగుల కొండాపూర్ కావడంతో గన్నేరువరం మండల కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## చొప్పదండిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 67.9 శాతం

**సూర్య, చొప్పదండి**



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ చొప్పదండి మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. పటభద్రుల ఓట్లు మొత్తం 3092 కాగా 2102 ఓట్లు పోలయ్యాయి. అలాగే టీచర్స్ ఓట్లు 114 కాగా 110 ఓట్లు పోలయ్యాయి. మొత్తంగా 67.9 శాతంగా పోలింగ్ నమోదు అయింది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా మధ్యాహ్నం వరకు మందకోడిగా కొనసాగుతూ 38 శాతం పోలింగ్ జరిగింది. అనంతరం క్రమంగా పెరిగిన ఓటర్లు చివరి గంట సమయంలో ఒక్క సారిగా పెరిగి డబుల్ అయ్యారు.చివరికి 67.9 శాతం నమోదు కాగా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో రాజకీయ పార్టీల నాయకులు ఊపిరి పీల్చుకున్నారు.

## గంగాధరలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**సూర్య గంగాధర**

గంగాధర మండలంలో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఉదయం 8గంటలకు ప్రారంభం అయి 4గంటలకు ముగిసింది. ఉదయం మండకోడిగా సాగి మధ్యాహ్నం వరకు ఓటర్‌లు ఎక్కువ మొత్తంలో పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

### - పోలింగ్ కేంద్రాల పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

### - పట్టభద్రుల ఎన్నికల్లో68.51, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 94.63 శాతం పోలింగ్ నమోదు.

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లావ్యాప్తంగా గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం 28 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన 13 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో 94.63 శాతం పోలింగ్ నమోదు కాగా పట్టభద్రుల ఎన్నికలలో 68.51 శాతం పోలింగ్ నమోదయింది. సాయంత్రం నాలుగు గంటల తర్వాత కూడా కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ కొనసాగింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణం కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 374,375,376 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 371,372,373 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 187 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు.కోనరావుపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 363,364 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 183 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, వీర్నపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 385 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 192 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, గంభీరావుపేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 379,380 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 189 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం,





ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 386,387 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 193 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ముస్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 381,382 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 190 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. మొత్తం మీద ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

# ప్రభుత్వ పథకాలే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తాయి.

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి పథకాలే ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తాయని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల సరళిని కాంగ్రెస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం విలేఖరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగాలు, రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని అవే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన



విజయం సాధిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, పీసీసీ కార్యవర్గ సభ్యుడు అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెదలు సత్య నారాయణ, కాశావత్తుల వంశీ, రాధ కృష్ణ,వెగ్యరపు శ్రీహరి, పిడుగు తిరుపతి రెడ్డి, గడిల గంగ ప్రసాద్,ఎంజీ రెడ్డి,మ్యాదరవేణి రాజు, వర్దినేని లింగారావు, న్యావనంది శేఖర్, చారి, ఆకుల శంకర్ , పాల నవీన్, ముదాం శేఖర్, బజాజ్ మహేష్, ఆమేటి ప్రేమ్,దమ్మ తిరుపతి రెడ్డి, పోచం పల్లి ప్రేమ్ కుమార్, పంజాల సత్యనారాయణ, గుమ్మ పురం తుక్కన్న, బాలే నీల కంఠం తదితరులు ఉన్నారు.

# హుజూరాబాద్ లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### - మందకోడిగా మొదలై... భారీగా పోలింగ్- పట్టభద్రులు 69.07 శాతం, టీచర్స్ 94.60 శాతం పోలింగ్

**సూర్య, హుజూరాబాద్:(1,2,3,4)**

కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం హుజూరాబాద్ లో ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో ఎన్నికల కోసం పట్టభద్రులకు ఐదు పోలింగ్ కేంద్రాలు, టీచర్స్ కోసం ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు మంద కోడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం కొంత మేర పెరిగింది. రెండు గంటల నుండి పోలింగ్ ముగిసే సమయం నాలుగు గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవడానికి భారీగా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు తరలివచ్చారు. నాలుగు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి ప్రతి బూతులో సుమారు 100 మంది కన్నా ఎక్కువ ఉండడంతో పోలింగ్ 5.45 గంటల వరకు కొనసాగింది. హుజురాబాద్ లోని పట్టభద్రుల ఐదు పోలింగ్ కేంద్రాలలో 4795 మందికి గాను 3312 మంది పట్టభద్రులు ఓట్లు వేయగా, టీచర్స్ 278 మందికి గాను 263 మంది పోలింగ్ లో పాల్గొన్నారు. పట్టభద్రులు 69.07 శాతం ఓట్లు వేయగా, టీచర్స్ 94.60 శాతం ఓట్లు వేసినట్లు ప్రిసైడింగ్ అధికారులు తెలిపారు.



**ప్రశాంతంగా ఎన్నికలు.....**

పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం హుజురాబాద్ లో ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ కట్టుదిట్టమైన ఏర్పాట్లు నిర్వహించారు. కాగా



ఎస్ఐ యూనస్ ఆలీ, ఏఎస్ఐ కమల, ఇతర పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలతో పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రం చుట్టూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు రాజకీయ పార్టీల ఇండిపెండెంట్ అభ్యర్థుల ఏజెంట్లను దూరంగా ఉంచారు. హుజురాబాద్ లో జరిగిన పోలింగ్ లో మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ బాబు, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు, వి. ఇంద్రనీల్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### - పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య గంభీరావుపేట**



ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టబద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకు ప్రశాంతంగా జరిగింది.ఈ సంద ర్భంగా గంభీరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 379,380 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను,189 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి పోలింగ్ సరలని పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల రెండు పోలింగ్ కేంద్రాల్లో 69.95 శాతం ఓట్లు పోలయ్యాయి. 1226 ఓట్లు ఉండగా 855 ఓట్లు పోలయ్యాయి. ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రంలో 98.48%. ఓట్లు పోలయ్యాయి. మొత్తం ఓట్లు 66 ఉండగా 65 ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. పోలింగ్ నేపథ్యంలో శాంతిభద్రతలపై ఎప్పటికప్పుడు సిబ్బందికి సూచనలిస్తూ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి పాము కాటుతో గురువారం మృతి చెందాడు. ఎస్ ఐ గొల్లపెల్లి అనూష తెలిపిన వివరాలు ప్రకారం రాగంపేట గ్రామస్తుడు ఎర్రం మల్లారెడ్డి (44)వ్యవసాయ చేస్తూ జీవిస్తుంటాడు. గురువారం యధావిధిగా పొలం పనులు చేస్తుండగా పాము కాటుకు గురయ్యాడు.స్థానికులు వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికీ తరలిస్తుండగా మార్గ మధ్యలో నాగునూర్ వద్ద మృతి చెందాడు. మృతుడి భార్య మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఓటు వేసిన బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ..

**సూర్య బోయినపల్లి ..**

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా గురువారం ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతుంది. ఎన్నికల ప్రక్రియలో భాగంగా బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ,ఆయన సతీమణి ప్రసన్న ఓటు హక్కు వినియోగించుకున్నారు. బోయినపల్లి పోలింగ్ కేంద్రంలో వారిరువురు ఓటు వేశారు. ఓటు హక్కు వినియోగించుకున్నవారికి ధన్యవాదాలు తెలిపారు. మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం....

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని శివాలయములో నర్సింగాపూర్ ఉమా మహేశ్వర దేవాలయంలో మండలంలోని తదితర గ్రామాల్లో బుధవారం రాత్రి శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. కాగా వీణవంక శివాలయంలో శివపార్వతుల కళ్యాణానికి ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్ పట్టు వస్త్రాలు తీసుకరాగ భాజాభజంత్రీల నడుమ వేద పండితుడు జగదీశ్వర శర్మ , సుబ్రహ్మణ్య శర్మ లు మంత్రోచ్చారణలతో వందలాది భక్తుల నడుమ కళ్యాణం వైభవంగా జరిగింది. అలాగే గురువారం వీణవంక, నర్సింగాపూర్ గ్రామంలో డీజే చప్పుళ్ల నడుమ శివ పార్వతుల కళ్యాణం ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

**మహా అన్నదానం...**

వీణవంక మండల కేంద్రంలోని మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన గురువారం శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ తో పాటు ఆలయ కమిటి సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, శివాలయంలో పూజలు చేసి, అనంతరం సుమారు మూడు వేల మంది హాజరై భుజించారు.

# ప్రతి ఒక్కరూ పొదుపు చేయటం అలవాటు చేసుకోవాలి

## - నేటి పొదుపే రేపటి భవిష్యత్తుకు ఆర్థిక పునాది - జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్

**సూర్య, జగిత్యాల**

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు" నిర్వహిస్తున్న తరుణంలో గురువారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు అలవాటు చేసుకోవాలని అలాగే ఆదాయ, వ్యయాలపై అవగాహన కలిగి



ఉండాలని అన్నారు. నేటి పొదుపే భవిష్యత్తులో ఎటువంటి అత్యవసర పరిస్థితి వచ్చినా తట్టుకుని నిలబడడానికి ఉపయోగ పడుతుందని పొదుపు ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని, ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. అవగాహన సదస్సుకి హాజరైన మహిళలందరికీ జిల్లా లీడ్ బ్యాంక్ తరపున ఉచితంగా టిఫిన్ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కోట మధుసూధన్, ఎపిఎం గంగాధర్, సిసిలు గంగారాం, మరియా, మండల సమాఖ్య అధ్యక్షురాలు సత్యవ్వ,వివోఏలు రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఎలాంటి పురస్కారం స్వీకరించని కవుల కోసం "కవి ఇంటికి కళాశ్రీ"

## - కళాశ్రీ అధినేత గుండేటి రాజు

**సూర్య, జగిత్యాల**

గత దశాబ్ద కాలంగా సాహితీవేత్తలను పురస్కారాలతో సత్కరిస్తూ నవ కవులను ప్రోత్సహిస్తూ ప్రత్యక్షంగా,సామాజిక మాధ్యమాల్లో కవి సమ్మేళనాలు నిర్వహిస్తున్న కళాశ్రీ సాహితీ వేదిక ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కళాశ్రీ అధినేత గుండేటి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ కార్యక్రమం "కవి ఇంటికి కళాశ్రీ" అని అన్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు ఎలాంటి పురస్కారం స్వీకరించని కవి ఇంటికి కళాశ్రీ బృందం వెళ్లి కళాశ్రీ పురస్కారంతో కుటుంబ సభ్యులను కలిపి సత్కరించడం వారి గురించి ఒక వక్తతో మాట్లాడించడం జరుగుతు ందని తెలిపారు. ఇప్పటి వరకు ఇలాంటి ప్రక్రియ ఏ కళా సంస్థ చేయలేదని, కవులను సంస్థలే వారింటికి వెళ్లి సత్కరిం చడం ఒక ఉత్తమమైన పరిణామం అన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కు చెంది న కాందూరి వెంకటేశ్వర్లుకు మొదటి పురస్కా రాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇది



నెలకు ఒకసారి ఉంటుందని ఈ కార్యక్రమానికి కొత్త అనిల్ కుమార్ సమన్వయకర్తగా నిర్వహిస్తారని గుండేటి రాజు అన్నారు. శుక్రవారం నాడు సాయంత్రం ఐదు గంటలకు జరిగే ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సాహితీ రత్న డా. గంధ్ర లక్ష్మణరావు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతకు సంస్థ నిర్వాహ కులు చిందం సునీత, మద్దెల సరోజ, అయిత అనిత, లక్కరాజు శ్రీలక్ష్మి, లు అభినందనలు తెలిపారు.

# మామిడిపల్లిలో ఘనంగా శివపార్వతుల కల్యాణం

## - దాతల సహకారంతో భక్తులకు అన్నదానం

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని మామిడిపల్లిలో శ్రీమహాదేవా శివాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం అత్యంత కన్నులపండుగగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో కల్యాణ వేదికను మామిడితోరణాలు, రంగురంగుల పూలతో అత్యంత సుందరగా ముస్తాబు చేశారు. అర్చకులు తిరునహరి కృష్ణ, కొంచకంటి హరిశర్మ, లక్ష్మణ స్వామివారి ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలను అలంకరించారు. అనంతరం స్వామివారి ఎదుర్కోలు ఘట్టాన్ని నిర్వహించి, భక్తుల జేజేధ్వానాల మధ్య మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్రోచ్ఛరణాలతో ఉత్సవ మూర్తులను కల్యాణ మండపానికి తీసుకువెళ్లి



ఆశీనులు చేశారు. ఆలయ కమిటీ, దాతలు స్వామివారి వైపు, వేదపండితులు అమ్మవారి వైపు ఉండి స్వామివారి కల్యాణతంతును నిర్వహించారు. ఆనంతరం వేదమంత్రోచ్చరణ, భక్తుల శివనామస్మరణ మధ్య స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యాధారణ చేశారు. ఈ కల్యాణ వేడుకకు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తులు వెంట తెచ్చుకున్న కట్నాకానుకలను స్వామివారికి సమర్పించి కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యులు దాతలు, గ్రామస్తుల సహకారంతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శాశ్వత దాతలకు ఆలయ కమిటీ సభ్యులు శాలువతో సన్మానించి, ప్రసాదాన్ని అందజేశారు. ఇక్కడ ఆలయ కమిటీ చైర్మన్ తీపిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లు కొక్కుల భారత, పన్నాల విజయ, మాజీ ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారులకు బహుమతులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహ స్వామి ప్రాంగణంలో బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులు పులిపాక దేవ వారు చిన్నారి నృత్య కళాకారులకు అవార్డులను ప్రముఖ కళాకారుడు దాసరి రామస్వామి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. బుధవారం రోజు రాత్రి ఈ అవార్డులను అందజేయడం జరిగింది. ఇందులో చిన్నారులు తమ ప్రదర్శనను నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్క చిన్నారి తమ నృత్య ప్రదర్శనలతో ఆకర్షించారు. శివతాండవం కాళీమాత నృత్యాలను చేసి పలువురి మనలను పొందారు. బాగా చిన్నారులు మరిన్ని ప్రదర్శనలు చేసి రాటు తేలాలని పలువురు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఆది వరాహ స్వామి మాజీ డైరెక్టర్ భూపల్లి జ్యోతి, సురభి శ్రీధర్ సీనియర్ జర్నలిస్ట్ జబ్బర్ ఖాన్, కళాధర్ రెడ్డి, మట్ట రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఆదివరాహ స్వామి వద్ద పూజలు నిర్వహించిన ఉద్యమకారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమాన్ పూర్ ఆది వరాహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉద్యమకారులు శ్రీ ఆదివరాహ



స్వామి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య, యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి కదరా కళాధర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, కమాన్ పూర్ మండలం అధ్యక్షుడు మట్ట రాజయ్య, ఉపాధ్యక్షులు దాసరి రామస్వామి, చందుపట్ల ప్రతాపరెడ్డి, దీఎ తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పంచముఖ లింగేశ్వర రథోత్సవం

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రముఖ ప్రసిద్ధి చెందిన పురాతన శైవ క్షేత్రమైన శ్రీ చెన్నకేశవనాథ పంచ ముఖ లింగేశ్వరాలయంలో రథోత్సవం కన్నుల పండుగగా జరిగిం ది.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు గావించి,పూజా కార్యక్రమాలు నిర్వహించి రథంపై ఎక్కించి వందలాదిమంది భక్తులు ఓం నమఃశ్శివాయ భగవాన్ నామ స్మరణ మధ్య రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు.ఆలయ అర్చకులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహి ంచి,రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్, మాజీ చైర్మన్ తుమ్మల సదాశివ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ మచ్చ నారాయణ, ఆలయ పాలకమండలి సభ్యులు వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**సూర్య, తంగళ్లపల్లి**

తంగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు సాగిన ఈ ఎన్నికల్లో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు.టీచర్ ఎమ్మెల్సీ లో 100% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.తంగళ్లపల్లి మండల కేంద్రంలో 171 టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయగా,పట్టభద్రుల ఎమ్మెల్సీ లో 383,384 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. పోలింగ్ బూత్ 383 లో 865 ఓట్లకు 446 మాత్రమే పోలవ్వగా,51.56 శాతం ఓటింగ్ నమోదు కాగా, పోలింగ్ బూత్ 384 లో 696 ఓట్లకు 349 మాత్రమే ఓట్లు పోలవగా 50.14 శాతం ఓటింగ్ నమోదయింది. పట్టభద్రుల ఓటు హక్కు వినియోగించుకునేందుకు మహిళా ఓటర్లు తమ చంటి పిల్లలతో సహా పోలింగ్ కేంద్రానికి వచ్చి లైన్లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.





# అన్నదాత దంపతులకు ఘన సన్మానం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని పోతారం గ్రామంలో గురువారం జరిగిన శ్రీ లొంక రామేశ్వర స్వామి మహా అన్నదానం నిర్వహించిన దంప తులను పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య ఘనంగా సన్మా నించారు. అదే గ్రామానికి చెందిన సునావత్ జక్కు నాయక్ - రెనా దంపతులు సుమారుగా రూ 5లక్షల నుండి 6 లక్షలతో స్వంత ఖర్చులతో రామేశ్వర స్వామి జాతరకు వచ్చిన భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద మహా అన్నదాన కార్యక్రమం చేసిన దంపతులను సన్మానించడం, వారికి రామేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని కోరుకుంటున్నానని,ఈ జాతర ఉత్సవంను ఘనంగా నిర్వహించడానికి సహకరించిన ఆలయ కమిటీ, గ్రామ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్, మాజీ ఎంపీటీసీ పులి శిరీష - హరి ప్రసాద్, ఇంద్రాల శ్రీధర్, కల్లూరి మల్లేష్, బుర్ర మనోజ్, చీరనేని రాజరెడ్డి, సూనవత్ శంకర్, సూ నవత్ తుకారాం తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**సూర్య, చందుర్తి**

ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం రోజున జరగగా చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగాపట్టభద్రులు అలాగే టీచర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పట్టభద్రులు 68% ఉపాధ్యాయులు 100% పోలింగ్ నమోదయింది అని పోలింగ్ అధికారులు తెలిపారు.

# మా చిన్న పరిశ్రమలు బతకాలంటే సింగరేణి బొగ్గు ధర తగ్గించాలి

- సింగరేణి ధర అందుబాటులో లేనందునే వేరే చోట కొనుగోలు చేస్తున్నాం
- మా పై ఆధారపడిన వేల మంది చిన్న ఉద్యోగుల ఉపాధి కూడా మాకు ముఖ్యమే
- సింగరేణితో ఏళ్ల తరబడి ఉన్న అనుబంధం కోల్పోవాలని కూడా లేదు
- సింగరేణి భవన్ లో సీఎండీ నూనావత్ బలరామ్ కు విద్యుత్తేతర బొగ్గు వినియోగదారుల విజ్ఞప్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు ఆధారిత సిమెంట్, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్‌లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ నూనావత్ బలరాం తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ...సింగరేణితో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా మరియు విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.బొగ్గు నాణ్యత విషయంలోనూ లేవనెత్తిన అంశాలపై సంబంధిత అధికారులకు సీఎండీ ఎన్.బలరాం ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత విషయంలో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వినియోగదారుల



ప్రయోజనాలను, సింగరేణి మార్కెట్ను రక్షించుకు నేందుకు అవసరమైన అన్ని చర్యలపై సమా లోచనలు జరిపి తగిన నిర్ణయం తీసు కుంటామని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజుల్లో సింగ రేణి నుంచి బొగ్గును స్వీకరించాలని కోరారు. త్వరలో మరొక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), ఎగ్జిక్యూటివ్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం. సుభాని, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) మనోహర్, ఓఎస్డీ (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖరరావు, డీజీఎంలు సురేందర్ రాజు, శ్రీవాస్తవ, అడిషనల్ మేనేజర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవభారత్, ఐటీసీ, ఓరియంట్ సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, దివీస్ ల్యాబరేటరీస్, హెటిరో ఫార్మా, సిర్పూర్ పేపర్ మిల్స్ తదితర సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.

## భారీ మెజార్టీతో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఖాయం

- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులు అండగా నుంచి మద్దతు తెలి పారని పేర్కొన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డీ కాలనీ లోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ వద్ద ఓటింగ్ సరళిని రాజేందర్ రావ్ పరిశీలించారు. కాంగ్రెస్ నేతలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కరీంనగర్ లోని కోతిరాంపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, మంక మ్మతోట, సైన్స్ వింగ్ కాలేజ్, ఆదర్శనగర్ లో గ్రాడ్యుయేట్స్ ఎన్నికల పోలింగ్ బూత్‌ల వద్ద రాజేందర్ రావు ఓటింగ్ సరళిని పరిశీలించారు. స్థానిక నేతలతోనూ మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముక్రంపురలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో తన గ్రాడ్యుయేట్ ఓటు హక్కును వెలిచాల రాజేందర్ రావు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగులు ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పడుతున్న కష్టానికి నిరుద్యోగులు గ్రాడ్యుయేట్లు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మల్లికార్జున రాజేందర్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఆకుల నరసన్న, టేల భూమయ్య, కోడూరి రవీందర్ గౌడ్, కుంట రాజేందర్రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బుదారపు శ్రీనివాస్, ఎండి సమద్ తదితరులు పాల్గొన్నారు.

## బృహత్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



శివరాత్రి సందర్భంగా 105 మంది పేదలకు శివరాత్రి మహాదానం పేర నిత్యావసర సరుకులు, బియ్యం సుమారు రెండు లక్షల 50 వేలతో పంపిణీ చేయడం జరిగింది. దీనికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అంటూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, సభ్యులు మేడగొనివిజయ్, మల్యాల విజయ్, తదితరులు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో వారం రోజుల నుండి ఒక దీక్షలా శ్రమించి ప్రతి రూపాయి పేద కుటుంబానికి చెందేలా చేసి విజయవంతం చేశారని అన్నారు, పేదవారికి దానం చేయడం మహా పుణ్యం అని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అలాగే దాతలు ముందుకు వచ్చి తమవంతుగా సహాయ సహకారాలు అందించారని అన్నారు. హెల్పింగ్ హాండ్స్ ద్వారా ప్రజల సహకారంతో దాతల సహకారంతో పేదలకు బీదలకు సహాయ, సహకారాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. హెల్పింగ్ హాండ్స్ వారు తమ కార్యక్రమాలను ఒక యజ్ఞంలో చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గత వారం రోజులుగా శ్రమించిన మల్యాల రమేష్,జబ్బర్ ఖాన్, వడ్లకొండ తిరుపతి,గీసాగోని శ్రీనివాస్, మల్యాల నరేష్,మిడివేల్లి రఘు, అనవేన కొండన్న, నారగోని ప్రశాంత్, జంగిలి పోచాలు, రెడ్డి చైతన్య,సయ్యద్ నజీబ్,బుర్ర సాయ్, దయ్యాల రాజు, కల్వల రాకేష్, మెడగోని సాయి, కొత్తపల్లి శ్రీనివాస్, కోలేటి మహేష్, కోసాన అనిల్, ఈర్ల అజయ్,మల్యాల రాజు, గుంజపడుగు శ్రావణ్, ఈరగోని సాయికిరణ్, బుర్ర శ్రీకాంత్, నల్లెలి ఈశ్వర్, మోదుంపురం సాయ్, జిల్లాల అశోక్, గుమ్మడి ప్రకాష్ తగు కృతజ్ఞతలు తెలిపారు.

## శివాలయంలో అన్నదానం

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలోని భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో బూర్ల రాజేశ్వరిబి తిరుపతి, మెరుగు శ్రావణ్యా, బి. శ్రీధర్ దంపతులు గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలి

- బొగ్గు నాణ్యత పై అధికారులతో సమీక్షా సమావేశం
- ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో పనిచేసే అధికారులతో బొగ్గు నాణ్యతపై ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. క్వాలిటీ డిప్యూటీ మేనేజర్ సుభాష్ పవర్ పాయింట్ ద్వారా రోజు వారి ఓసీపీ-3 ప్రాజెక్ట్ బొగ్గు నాణ్యత వివరాలను తెలియజేశారు.సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నూనావత్ బలరాం ఆదేశాల మేరకు బొగ్గు నాణ్యత పై ప్రత్యేక దృష్టి సాధించాలన్న వారి సూచనలను అనుసరించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు అందించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. బొగ్గులో మట్టి, షెల్ రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏరియా అధికారులకు సూచించారు. బొగ్గులో మట్టి, షెల్ రావడం వల్ల బొగ్గు గ్రేడ్ తగ్గి సంస్థకు నష్టం వాటిల్లుతుందని వారు అన్నారు. ఈ సమావేశములో ఓసీపీ-3 ప్రాజెక్టు అధికారి ఎస్. మధుసూదన్, ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, వకీల్ పల్లి గని ఏజెంట్ ఏ.నెహ్రూ, ఓసీపీ-3 కాలరీ మేనేజర్ భరత్ కుమార్, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల ఊరేగింపు

- ఊరేగింపులో అలరించిన వీరభద్ర ఖడ్గం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా గురువారం రోజు హెూమ కార్యక్రమం శివపా ర్వతుల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం చూడముచ్చటగా కనుల పండుగగా జరుగగా అర్చకులు గ్రామ కూడలిలో నిర్వహించిన వీరభద్ర ఖడ్గం దృశ్యం చూడ ముచ్చటగా కనుల విందుగాగా భక్తులను అలరించింది. అర్చకులు చూడ ముచ్చటైన నాట్యాలతో ఊరి పొలిమేరలోని భూతప్రేతాలను పారద్రోలడానికి చేసే నాట్యం శరభ అంటూ దశరభ అంటూ దశరభ అంటే అరిచే చప్పులతో వాయిద్యాలతో శివపార్వతుల ఊరేగింపూ లో చూపరులను భక్తులను ఆకట్టుకున్నారు. శివపార్వతుల ఊరేగింపులో గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద మంగళహారతులతో స్వామివారికి ఘనస్వాగతం పలికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్, గ్రామ మాజీ సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేందర్, మాజీ ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి తిరుపతి, గడిపల్లి గంగాధర్, మ్యడ సుధాకర్, ఆడెపు మల్లేష్, అర్షకోట బంటి, గ్రామ ప్రజలు యువకులు భక్తులు స్వామివారి ఊరేగింపులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చందనపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా వకీల్ పల్లి ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామమైన చందన పూర్ గ్రామ ప్రజలకు ఈ నెల 28వ తేదీ నుండి చందన పూర్ గ్రామ అంగన్ వాడి కేంద్రం (పోస్ట్ ఆఫీస్) వద్ద ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో నిష్ణాతులైన సింగరేణి వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతి నిధి) ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. కావున చందన పూర్ గ్రామానికి చెందిన ప్రజలు ఎక్కువ మంది హాజరై ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థ కల్పిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలోని ఎస్ అండ్ పిసి ఆవరణలో గల శ్రీశ్రీశ్రీ త్రయంబకేశ్వరాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకుని గురువారం డైరెక్టర్(పి అండ్ పి) కొప్పుల వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వర్ రావు, డి. బైద్య, ఎస్వోటు జీఎంలు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సిహెచ్.వెంకటరమణ, జంగేటి రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.రామ్మోహన్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్ర కుమార్, డి.జనార్ధనరెడ్డి, పి.రాజారెడ్డి, కాశీ విశ్వేశ్వరరావు, బి.వి.సత్యనారాయణ, కనవేన ఐలయ్య, డాక్టర్. కళ్యాణ్ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి,సుజీత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## త్రికుటాలయంలో అన్న ప్రసాద వితరణ

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ త్రికుటాలయము (పురాతన శివాలయం)లో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.